Regd. No. H/NL 18

ఏడ్మిప్రతి 40 పైసలు

శుక్రవారం 20-12-74

**కౌసా +**

దెంబామందు సేవించండి, ఆయాసము వెంటనే నివారణయగును. శ్వాస ఫ్రీగా తెగిపోయి హాయిగా నుండును. 'ఇసినోఫీలియా' కు చాలామంచిది. వ్యాధిని శాశ్వతముగా నివారించి శరీరమునకు బలముకలిగించు అత్యుత్తమ ఔషధము వెల: 200 మి.లి రు 4-75

ఏ. యస్. ఫార్మా

రాయాజీవీధి - నెల్లూరు

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 46 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 51

నెల్లూరు శ్రీ లీలామహల్ లో

20-12-74 శుక్రవారం నుండి

ఉదయం ఆటతో ప్రారంభం

**HAATH KI SAFAI**

హాత్ కి సఫాయి

రణధీర్ కపూర్, హేమమాలిని, వినోద్‌ఖన్నా, నటించిన కలర్ చిత్రం

# దక్షిణాదిన మళ్లీ ఒక 'గ్రాండ్ అలయెన్స్'?

## రాష్ట్ర రాజకీయాలలో పి. వి. కార్యదర్శిత్వ ప్రభావం?

( మా హైదరాబాదు విలేఖరి )

అఖిలభారత కాంగ్రెసు కార్యదర్శిగా నియమింపబడిన మాజీముఖ్యమంత్రి పి.వి. నరసింహారావు 'రవితేజామండరగ' ఢిల్లీవెళ్లి పదవీ స్వీకారం చేశారు. ఢిల్లీ వార్తల ప్రకారం ఆయనకు సంస్థాపరమైన గురుతర బాధ్యతలు అప్పగిస్తారట. కేంద్ర మంత్రిత్వ తుల్యమైన స్థాయి లభించవచ్చునని ఆయన అనుచర బృందం ఆశ.

అనుకోని పరిణామమేమంటే ఆయన అనుచర బృందం హఠాత్తుగా పెరిగింది. ముఖ్యమంత్రిగా వున్నప్పటి ముఠా కంటే పెరిగింది. హైదరాబాదు విమానాశ్రయంలో ఆయనకు వీడ్కోలు ఇవ్వవచ్చిన వారిని చూస్తేఅదిస్పష్టం. భాట్టం, అంజయ్య వగైరా మంత్రులుకూడా వచ్చారు. ఎందుకంటే రేపోమాపో సంస్థాపరమైన పనులు అందరికీ వుంటాయికదా! ఆయన స్వజనం సరేసరి తప్పదు. పి. వి. విమానాశ్రయంలోకి వెళ్ళాక అసమ్మతి వర్గం నాయకులు విజయభాస్కరరెడ్డి, సిద్దారెడ్డి హడావుడిగా వచ్చి వీడ్కోలు ఇచ్చారు. ఇద్దరూ మాజీ మంత్రులు, బ్రహ్మానందరెడ్డి శిష్యులు. కాంగ్రెసు గోత్రీకులుగా వారు పి. వి. ని సాగనంపడంలో తప్పులేదుగాని, రాష్ట్రానికి కొత్త చరిత్ర సృష్టించాలనే వారి ఆకాంక్ష అత్యంతరకరమైంది.

ఏమైనా మళ్ళీ వారాంతానికి కాంగ్రెసు కార్యదర్శిగా పి. వి. నగరానికి వస్తారు; బ్రహ్మాండమైన సన్మానసభ జరుగుతుంది. ఆనాటి సభావిశేషాలు రాబోయే రోజుల చరిత్ర స్వరూప స్వభావాలకు సూచనప్రాయం కావచ్చు. పూర్వం సంజీవయ్య కాంగ్రెసు అధ్యక్షుడైనప్పుడు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రిత్వంలో జరిగిన చరిత్ర పునరావృతం కావచ్చు. గతచరిత్రలో సంస్థాపరంగాకూడా పరస్పర వైరుధ్యం గల వ్యక్తులు బాధ్యతాయుత పదవుల్లో వుండడం క్రమశిక్షణా రాహిత్యానికి అవకాశం కల్పించింది. రంగాగారు ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షుడుగా ఉన్నప్పుడు పట్టాభి కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడుగా ఇక్కడ తీసుకున్న డిసిప్లినరీ చర్యలు పైన కొట్టివేయించారు.

ఏమైనా రాష్ట్ర కాంగ్రెసు వ్యవహారాల్లో పి వి. కాంగ్రెసు కార్యదర్శిత్వం కొత్తఅధ్యాయానికి శ్రీకారం చుట్టుతుందనే అనుకోవచ్చు అందులోనూ లోక్‌సభ ఎన్నికలు ఒక్క సంవత్సరంలో — కనుచూపు దూరంలో— వద్దాక కాంగ్రెసు సంస్థ ప్రాముఖ్యం పెరుగుతుందికదా!

నిజం చెప్పుకోవాలంటే, రాష్ట్రంలో కాంగ్రెసు వ్యతిరేకులు-సంస్థాపరంగాకాకపోయినా-కూడా కాంగ్రెసువారంతే బలంగా ఉన్నారు. వారిని కూడాగట్టుకొని వచ్చే సూత్రం దొరకడంలేదు. పదవులు,

—కొరవ 13వ పేజీలో



నమ్మకకు, నాణ్యతకు, మైలేజికి

**100% గ్యారంటీ!**

నెల్లూరులో శాస్త్రీయంగా రీట్రేడ్ చేయు ఏకైక సంస్థ!



**నెల్లూరు రీట్రేడింగ్ కంపెని**

ఫ్యాక్టరీ

షో రూమ్

# జపాన్ పత్రికలు- ఒక చిన్న పత్రిక జపాన్ ప్రధాని తనాకాను గద్దె దించింది!

"The newspaper is the dial of humanity's clock" -అన్నది జగత్ప్రసిద్ధమైన నానుడి. చరిత్ర గతిని మార్చగల్గే, ప్రజాభిప్రాయాన్ని కూర్చగల్గే శక్తి పత్రికలకు ఉందని అంటే, ఈ దేశంలో అయితే దర్శన నమ్మబుద్ధివెయ్యదు. ఏలిన వారి చల్లని చూపులు వాలకపోతే మనుగడే అనుమానాస్పదమయ్యే దౌర్భాగ్యస్థితి ఈనాటి మన పత్రికలది! మహోన్నత వహించిన మన ప్రభుత్వానికి తందానతాన పాడలేక పోయిన సంపాదకుల్ని, అధికారంలోవున్న వారిని భజగోవింద కీర్తనలతో శ్లాఘించలేని పాత్రికేయుల్ని క్షణాల్లో ఊరవతలికి, ఇంటికి సాగనంపే ఏలినవారున్న మన స్వాతంత్ర్యం మన పత్రికారంగానిది! బడాబడా పెట్టుబడిదారుల చెప్పుచేతల్లో ఇరుక్కుని వర్ధిల్లుతున్న గొలుసుపత్రికలే మనదేశంలో

'గోపి'

మిక్కుటంగా వున్నాయి. ఎక్కడైనా ఒకటీ అరా నిజాయితీగా, నిర్భయంగా నిలబడ్తే, అవి పడేపాట్లు అన్నీయిన్నీ కాదీ స్వతంత్ర భారతదేశంలో! ఎదుగూ బొదుగూలేని మన మరుగుజ్జు పత్రికల, ఒక విషాద ప్రహసనంగా తయారవుతున్న మన పత్రికాస్వేచ్ఛ- ఇవే మానాలైతే అంతటి నానుడి పుట్టడానికే అవకాశం లేదేమో!

కానీ దిన దిన ప్రవర్ధమానమవుతున్న, సమాజంలో ఒక ప్రబల శక్తిగా రూపొందుతున్న విదేశ పత్రికా రంగాన్ని చూస్తే, అది నిజంగానే చరిత్ర గతికి దిక్సూచి, దేశ భవిష్యత్తుకు శాసనకర్త, ప్రజలకు మార్గదర్శిని అనిపిస్తుంది. ఉదాహరణకు- ఇటీవలి రాజకీయ పరిణామాలనే ప్రస్తావించుకుందాము. అంతులేని అభివృద్ధిని సాధించి, సకల భోగభాగ్యాలతో తులతూగుతున్నవని చెప్పబడే రెండు 'గొప్ప' దేశాల పత్రికల ప్రభావంతో ఎంతటి మార్పుచెందాయో గమనించండి. అర్నెల్ల క్రితం అమెరికా అధ్యక్షుడు నిక్సన్ వైట్‌హౌస్ సింహాసనాన్ని వదలి తలవంచుక వెళ్ళిపోవడానికి ప్రధానకారణం పత్రికలే! ఇద్దరు పాత్రికేయుల పుణ్యమా అని 21 కోట్ల ప్రజానీకాన్ని ఏకచ్ఛత్రాధిపత్యంతో పాలించే ప్రజాస్వామ్య ప్రభువు ప్రవాసానికి వెళ్ళిపోయాడు. అమెరికా చరిత్రలో ఇదొక అపూర్వఘట్టం.

నిన్న మొన్న జపాన్ ప్రధాని తనాకా పదభ్రష్టుడయ్యే పరిస్థితులు కల్పించిందీ పత్రికలే! 9 కోట్ల 70 లక్షల జపానీయులకు 28 నెలల క్రితం అత్యంత ప్రీతిపాత్రుడు, 'కంప్యూటరైజ్డ్ బుల్‌డోజర్' అని ముద్దుగా ముదిపెంగా పిలిపించుకున్న ఏకైకనాయకుడు, ఈరోజు అతినీచ విమర్శలకు గురవుతున్నాడంటే, ఆ పుణ్యం కట్టుకున్నదీ పత్రికారంగమే!

'బంగెయిషున్జు' టోక్యోనుండి వెలువడే మాసపత్రిక. 1923 లో స్థాపించబడి, ఈనాటికీ 7 లక్షల మంది పాఠకుల గౌరవాదరాలను చూరగొంటున్న పత్రిక. నిజానికి ఇతర జపాన్ పత్రికల్తో పోల్చిచూస్తే 'బంగెయిషున్జు' పెద్దదేమీ కాదు. దాని సంపాదకవర్గంలో పనిచేసే రాతగాళ్ళు పదిమందే! పత్రికలో ఎక్కువభాగం 'ఫ్రీలాన్స్' జర్నలిస్టులే రాస్తుంటారట. ఇప్పుడాపత్రిక అందరి కళ్ళలో పడ్డానికి కూడా ఒక 'ఫ్రీలాన్స్' జర్నలిస్టే కారణం!

'బంగెయి షున్జు' నవంబరు సంచిక ఒక బాంబు పేల్చింది. ప్రేలుడైతే మెత్తగానే జరిగిందికానీ, తదనంతర పరిణామాలు మాత్రం విపరీతంగా వున్నాయి. 61 పేజీల నవంబరు సంచికలో ఒకమూల, చిన్న అక్షరాల్తో, అప్రధానంగా- "తనాకా వ్యవహారం: అతని ధనం-జనం" అనే శీర్షికతో ఒకకథ ప్రచురించింది. ప్రధాని తనాకా రాజకీయ జీవితంలో కోటి రూపాయల ఖరీదుచేసే (అక్షరాల!) ఇళ్ళు, విలాసభవనాలు సంపాదించుకున్నాడని; అతని అధికార దుర్వినియోగం, బ్యాంకుల్లో డబ్బు దాచుకోవడం, బోగస్ కంపెనీల పేరట లావాదేవీలు జరపడం, తనపార్టీలో మద్దతు సంపాదించుకోడానికి విరివిగా డబ్బు వెదజల్లడం వగైరా వైనాలన్నీ బయటపెట్టింది.

మనదేశం మినహా మరేదేశంలో అయితే అది వెంటనే రగుల్కొని, దావానలంగా ప్రజ్వరిల్లి వుండేది. కానీ జపాన్‌లో సాధారణంగా రాజకీయజీవుల వ్యక్తిగత విషయాలు, 'అప్రదోషాల'ను పత్రికలు పట్టించుకోవట. అందువల్లనే 'బంగెయిషున్జు' బయటపెట్టిన తనాకా కథాకమామిషు దాదాపు పదిహేనురోజులవరకూ ఎవరి తలకూ ఎక్కలేదు. తర్వాతైనా విదేశ పాత్రికేయులు తనాకాను వేధించడం మొదలుపెట్టడంతో, విధిలేక జపాన్ దిన పత్రికలు సంపాదకీయాలు వగైరా రాశాయి.

అంతేకానీ 'బంగెయిషున్జు' కథనంలో నిజమెంత, తనాకా దోషం ఎంత- అని ఏ పత్రికా దర్యాప్తు జరిపిన పాపానపోలేదు.

అందుకు కారణాల్లేకపోలేదు. సాధారణంగా జపాన్ పత్రికలు ప్రభుత్వానికి అనుకూలంగా వుంటాయట. ప్రభుత్వంతో సన్నిహిత సంబంధాలు కల్గిన బ్యాంకుల నుండి అప్పనప్పు తెచ్చుకోవడం, రాజకీయ ప్రముఖులద్వారా ప్రభుత్వస్థలాలు సంపాదించి కార్యాలయభవనాలు నిర్మించుకోవడం వగైరా లాలూచీలుంటాయట. ఎవరైనా ఒక జర్నలిస్టు కొంచెం పెడసరంగా వుంటే, అతన్ని పాత్రికేయసంఘాలే వెలివేసేంతటిపని చేస్తాయట.

—కొరవ 13వ పేజీలో

పార్లమెంటరీ ప్రజాస్వామ్యం

# మనకు కావలసింది స్వరూపం కాదు; సారాంశం!

చుండి జగన్నాథం

వాజపాయ్ చెప్పింది నిజం. ప్రజలలో జీవశక్తి లేనప్పుడు పార్లమెంట్లు దేశాలను రక్షించలేవు. ప్రజలలో ఆత్మవిశ్వాసం, స్వయంసంధానత, చాలవరకు స్వయం నేతృత్వం పుట్టించే ఉద్యమం కావలెను. ప్రభుత్వం చాలవరకు కార్యక్రమాలను క్రమబద్ధంచేసే పాత్రను వహించడం మంచిది. అంటే కాపిటలిజం కావలెనని అర్థంకాదు. ప్రజల యోగక్షేమాలకై జరగవలసిన పనులన్నిటిని ప్రజల సహకార సంస్థలే నడుపుకోవలెను. ప్రభుత్వం ఆ సంస్థల కార్యకలాపాలకు సమన్వయ మార్గదర్శిగా వుండవలెను. ఈ ప్రభుత్వంలోకి, ఆ సంస్థలలోకి యోగ్యులకు, సమర్థులకు ప్రవేశం వుండవలెను. అందుకొరకు ఎన్నికలలో ప్రజలు సన్నిహితంగా, ఉత్సాహంతో పాల్గొని, తమ ఓటుకు నిర్ణయం గాక విలువ వచ్చేటట్లు చూడవలెను. ఒక పర్యాయం ఎన్నికైతే, సర్వకాల సమయం అయ్యేవరకు, అడిగేవారుండరని ఎన్నికైన వారెవరు భావించరాదు.

ఇవన్నీ సక్రమంగా అమలు జరిపించే ప్రజాశక్తిని దేశంలో సిద్ధం చేయవలెను.

—కొరవ 12వ పేజీలో




మాంసాహారులకు-

మంచి అవకాశం

★

తాజా గ్రుడ్లు, శుభ్రపరచిన కోడి, చేప, రొయ్యలు, మావద్ద విక్రయించబడును.

**J. P's Poultry and Marine Products**

(By the side of Dr. J. Sankara Rao Hospital)

**Subedarpet Road - NELLORE.**

# క్రిస్టమస్-న్యూ ఇయర్ బహుమతులు

నెల్లూరు పూర్ణా బ్రెడ్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీవారు క్రిస్టమస్ - న్యూ ఇయర్ - నూతనసంవత్సర శుభాకాంక్షలతో మా అభిమానులకు ఖాతాదారులకు అందజేయు చక్కని అవకాశము. పిల్లలను, పెద్దలను ఆకర్షించి, ఆనందింపజేయుటయే మా ప్రత్యేకత.

## రుచికి, శుచికి పెట్టినదిపేరు మా పూర్ణా

మీరు కోరినసైజులలో, అందరికి అనుకూలమైన ధరలతో అందజేయుటయే మా ధ్యేయం. నూతనసంవత్సర సందర్భమున మేము అందజేయు క్రొత్తరకముల కేకులు 400, 800, 1200, 1600, 2000 గ్రాములు సైజులలో దొరుకును.

### పేర్లు

1) ఫ్లవర్ బాస్కెట్సు 2) బైబుల్ కేక్ 3) గీతా కేక్ 4) ఆల్‌మండ్ పేస్టుకేక్ 5) హాట్ కేక్ 6) పైనాపిల్ కేక్ 7) పనసపండుకేక్ 8) ఆటీజ్ కేక్ 9) నోవల్ కేక్ 10) ఫ్లవర్ కోవాకేక్ 11) కిన్ కిన్ కేక్ 12) ఫ్లమ్ కేక్ 13) సీడ్‌కేకు 14) చెర్రీ కేకు

స్పెషల్ బిస్కెట్సు, ఫ్రూట్ బిస్కెట్సు, క్రీమ్ బిస్కెట్సు, హౌస్‌హోల్డ్ క్రీమ్ బిస్కెట్సు, సాల్టు బిస్కెట్సు, కోకో బిస్కెట్సు, క్యాండినెట్ బిస్కెట్సు, ఫ్లవర్ బిస్కెట్సు వెనిలా క్రీమ్ బిస్కెట్సు, క్యాకునట్ బిస్కెట్సు, అసార్టెడ్ చిన్న కేకులు, డజను బాక్సులు.

**20-12-74 నుండి 5-1-75 వరకు డజను కేకులుగల బాక్సుకొన్నవారికి ప్రతి డజనుబాక్సుకు రు. 1-50 ఖరీదు చేయు ప్లాస్టిక్ కప్పు సాసరుగాని లేక అందమైన ప్లాస్టిక్ పూలబుట్టగాని యివ్వబడును.**

అవి అన్నియూ ఈ క్రింది మా స్టాకిస్టులవద్ద లభ్యమగును.

పూర్ణా జనరల్ స్టోర్సు, సుబేదారుపేట, నెల్లూరు
శ్రీ వెంకటేశ్వరస్టోర్సు, ఆత్మకూరు బస్టాండు, నెల్లూరు
శ్రీనివాసా జనరల్‌స్టోర్సు, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు
హోటల్ పూర్ణా, స్టోన్‌హవుస్‌పేట, నెల్లూరు
పి. శ్రీనివాసులు (శ్రీరాం ఏర్‌కన్డిషన్డ్‌హాల్) నెల్లూరు
పూర్ణా లాడ్జి, ఆర్. ఆర్. వీధి, నెల్లూరు
వాణీ జనరల్‌స్టోర్సు, టవున్‌హాలు ఎదుట, నెల్లూరు
శ్రీనివాసా క్యాంటీన్ ట్రంకురోడ్డు, నెల్లూరు
రాధాకృష్ణా ఫ్యాన్సీస్టోర్సు, శ్రీనివాసఅగ్రహారం, నెల్లూరు
ధనలక్ష్మి ఫ్యాన్సీస్టోర్సు, బాలాజీనగర్, నెల్లూరు
లక్ష్మి వెంకటేశ్వర షో రూమ్, తిరుపతి
ఎ. యస్. శ్రీనివాసులునాయుడు, కాళహస్తి
వెల్‌కం ఏజెన్సీ, నాయుడుపేట
సి. వెంకటేశ్వర్లు వింజమూరు
వాణీ ఫ్యాన్సీ స్టోర్సు, గూడూరు
అమరా ఫ్యాన్సీస్టోర్సు, పొదలకూరు
వెంకటరమణ, జనరల్‌స్టోర్సు ఆత్మకూరు
వెంకటేశ్వర ఏజెన్సీస్, బుచ్చి
లక్ష్మి బిస్కెట్ సెంటర్, కావలి
యస్. మాలకొండయ్య, యస్. వెంకటేశ్వర్లు, కందుకూరు
యస్ అక్బర్ బాషా, ఉదయగిరి
మీనాక్షి స్టోర్సు, పామూరు

గమనిక:— మార్కెట్టులో చక్కెర, మైదా (గోధుమపిండి) విపరీతమైన ధరలుండి, సరుకు సరిగా లభ్యముకాకపోయినను, అధిక విటమినులు కలిగిన పూర్ణా మిల్కు రొట్టెలు పాతధరలకే సప్లయిచేయుచున్నందుకు యెంతయో సంతసించుచున్నాము. దయవుంచి ప్రతి డజను కేకుబాక్సు కొన్నవారు ప్రయిజు అడిగి తీసుకొనవలసిందిగా కోరుచున్నాము.

**చెర్రీ పండ్లు, ద్రాక్షతో తయారుచేయు అధిక విటమినులుగల క్రొత్తరకం బ్రెడ్ నూతనసంవత్సర కానుకగా ఖాతాదారులకు అందజేయుచున్నామని తెలియచేయుటకు సంతసించుచున్నాము.**

ఇవి ప్రస్తుతమునకు ఈ దిగువ తెలిపిన స్టాకిస్టులవద్ద మాత్రము లభ్యమగును

పూర్ణా జనరల్‌స్టోర్సు, సుబేదారుపేట, నెల్లూరు - శ్రీనివాస క్యాంటీన్, ట్రంకురోడ్డు, నెల్లూరు - పూర్ణా లాడ్జి, ఆర్. ఆర్. వీధి, నెల్లూరు - లక్ష్మి వెంకటేశ్వర షో రూం, తిరుపతి - వాణీ ఫ్యాన్సీస్టోర్సు, గూడూరు.

ప్రజాభిమానంకోసం ఎల్లప్పుడు ఎదురుచూచు

## పూర్ణా బ్రెడ్ మ్యానుఫాక్చరింగ్ కంపెనీ-నెల్లూరు.

# మినగల్లు- నాడు - నేడు

(6వ పేజీ తరువాయి)

ఏర్పాటుచేసి, 15 హెచ్.పి. మోటారుతో, నాలుగంగుళాల పైపుద్వారా ట్యాంకులోకి నీళ్ళు సరఫరా చేస్తున్నారు. నీటివేగం అధికం; ఏమాత్రం కాలికాలని తిండలైతే బద్దలైపోతున్నాయి. ఇంతవరకు 6 వేల అడుగుల డిస్ట్రిబ్యూషన్ లైను వేశారు; 60 దాకా ప్రయివేట్ కొళాయిలు తీసుకున్నారు. హరిజనవాడలో అయిదు, గ్రామంలో 10-మొత్తం 15 పబ్లిక్ కొళాయిలు ఏర్పాటయ్యాయి. గ్రామం కరువు తీరింది; సర్పంచ్ ప్రతిష్ఠ పెరిగింది.

ఈ భగీరథ యత్నానికి సంవత్సరం క్రితం పంచాయితీ రాజ్యమంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి, జి. ప. ఛేర్మన్ శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి, చీఫ్ ఇంజనీరు శ్రీ రామచంద్రరావు అంకురార్పణ చేశారు. కరువు పనుల క్రింద 50 వేలు వీరు మంజూరు చేయగా, ఆనాటి జిల్లాకలెక్టరు శ్రీ కె. ఓబయ్య సాంఘిక సంక్షేమనిధుల నుండి హరిజనవాడ విస్తరణకు రు.14500లు మంజూరు చేశారు. శ్రీ సామంతు సుబ్బారెడ్డి, శ్రీ అల్లూరు రామరెడ్డి 15 వేలు విరాళమిచ్చారు. గ్రామస్థులు కనెక్షన్ ఒకటింటికి రు 300 లు అచ్చుకున్నారు. దైనందిన దుమారంలో ఈ పథకం మరుగున పడిపోయివుండేదే; కానీ జి.ప. ఇంజనీరింగుద్యోగుల సంపూర్ణ సహకారంతో జయప్రదమైంది.

పంచాయితీ కార్యాలయాన్ని కూడా రెండేళ్ళ క్రితం నిర్మించారు; మంత్రి శ్రీ హయగ్రీవాచారి చేతనే రిబ్బన్ కత్తిరింప చేశారు. సమితిరాజా శ్రీ మేనకూరు బాలకృష్ణారెడ్డి సహకారంతో మంత్రిని ఒప్పించి మంచినీటి పథకం మంజూరు చేయించుకున్నారు. పంచాయితీ కార్యాలయ భవనానికి జి. ప. 5 వేలిచ్చింది; పంచాయతీ నిధు నుండి మరొక 5 వేలు వెచ్చించారు. పంచాయితీ కార్యాలయ భవనానికి జి. ప. 5 వేలిచ్చింది; పంచాయతీ నిధులనుండి మరొక 5 వేలు వెచ్చించారు. గ్రామం నడిబొడ్డున అందరికీ అందుబాట్లో, అందంగా హుందాగా భవనం వెలసింది.

మినగల్లు దళితవర్గాల సంక్షేమానికి కూడా అభినందనీయమైన కృషి జరిగింది. 60 మంది హరిజనులు 16 ఎకరాల ప్రభుత్వ

## ఉజ్వలభవిష్యత్తుకు బలమైన పునాది

హైస్కూలుకు ఉజ్వల భవిష్యత్తు వుందనడానికి నిదర్శనం పరీక్షా ఫలితాలు. గత సంవత్సరం 10 తరగతి పరీక్షకు 15 మంది విద్యార్థులు కూర్చుంటే 12 మంది ప్రథమ శ్రేణిలోను, ముగ్గురు ద్వితీయ శ్రేణిలోనూ కృతార్థులై, పాఠశాలకు నూటికి నూరుశాతం ఫలితాలు సాధించారు. రామరెడ్డిగారు నిండు మనస్సుతోచేసిన దానం గనుక ఈ పాఠశాల మినగల్లుకొక ఆశాదీపం కాగలదని, ఎందరో ఉత్తమపౌరులను దేశానికి అందించగలదని ఆశించవచ్చు. కాలక్రమేణా ఇది మరింత ఉన్నతస్థాయికి చేరి, జూనియర్ కాలేజీగా రూపొందాలనే ఆకాంక్ష గ్రామ ప్రజల్లోవుంది. అది నెరవేరగలదనే ఆశిద్దాం.

భూమిని సాగుచేస్తున్నారు. ప్రక్క రైతుల నుండి నీళ్లు సంపాదించుకుని కూరగాయలు పండించి కుదురైన జీవితాలు గడుపుతున్నారు. సర్పంచ్ శ్రీ సుబ్బారెడ్డి ఈ నీళ్ళ సమస్యను మునుపటి కలెక్టరు శ్రీ ఓబయ్య దృష్టికి తీసుకుపోయి, ఒక కరెంటు మోటారు శాంక్షన్ చేయించడమేగాక, తన వాటాగా 3 వేల రూపాయలు విరాళమిచ్చారు. మోటారుషెడ్డు నిర్మాణం పూర్తయింది; రేపోమాపో మోటారు బిగించబోతారు. అంతేగాక హరిజన, అరుంధతీయుల నివేశస్థలాల విషయమైకూడా పట్టుదలతో కృషి జరుగుతూంది.


సర్పంచ్ శ్రీ సుబ్బారెడ్డి ఎ.ఎం. ఎదుట గ్రామ అవసరాలను గుర్తించి, సమితిలో వాదించి, రైతులకు కావల్సిన ఎరువులు సమకూర్చి పెట్టారు. ఆరువుల ఎరువులు ఇచ్చేందుకు ఆయన అధ్యక్షతన ఒక మార్కెటింగ్ సొసైటీకూడా ఏర్పడింది. ఏవిధంగా చూచినా శ్రీ సుబ్బారెడ్డి గ్రామస్థుల తలలో నాల్కగావున్నారు; గ్రామాభ్యుదయానికి నిరంతరం కృషిచేస్తున్నారు

అందువల్లనే ఇటీవల గ్రామప్రజ శ్రీ సుబ్బారెడ్డి సేవలకు కృతజ్ఞతాసూచకంగా ఘనసన్మానం చేశారు. అరుదైన ప్రజాసన్మానమది. ఆ సభలో సుబ్బారెడ్డిగారు-గ్రామంలో ప్రాథమిక పాఠశాల భవననిర్మాణం, హాస్టలు ఏర్పాటు, కిడిలేట్ సెంటర్ స్థాపన, పాతమినగల్లుకు మంచినీటిపథకవిస్తరణ జరగాల్సివుందని; అందుకు తీవ్రంగా కృషి చెయ్యగలనని అన్నారు. ఆ అవసరాలు తీర్చడానికి సుబ్బారెడ్డి ఇప్పటికే కొంత ప్రాథమిక కృషిచేశారు. పాతమినగల్లులో పాఠశాలా భవననిర్మాణానికి 10 వేల విరాళం ప్రకటించారు నిధులకొరతవల్ల సమితి ఈ విరాళాన్ని స్వీకరించే స్థితిలోలేదు కొత్త మినగల్లులో పాతభవనాన్ని సమితికి రిజిస్టరు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. మంచినీటిపథక విస్తరణకు, కిడిలేట్ సెంటర్‌కు అవసరమైన విరాళాలిచ్చేందుకు సంసిద్ధులుగా వున్నారు. ఆర్థిక మంత్రి శ్రీ రంగారెడ్డి మినగల్లు సందర్శించిన సందర్భంలో ఈ కోర్కెలను వారికి వినిపించారు. మంత్రిగారు వచ్చేవిద్యాసంవత్సరానికి హాస్టలు వాయమన్నారు. భవన నిర్మాణాలకు రెండువంతులు గ్రామంభరిస్తే ప్రభుత్వం ఒకవంతు గ్రాంటు మంజూరు చేసేందుకు సహాయపడగలవన్నారు.

ఈ కోర్కెలన్నీ తీరితే మినగల్లుకోభాయమానంగా రూపొందగలదు. ఉత్సాహవంతుడైన సర్పంచ్, ఆయనకు అన్నివిధాలా సహకరించే గ్రామస్థులు, నిండు మనస్సుతో ఉదారహృదయంతో ఆదుకునే వదాన్యులు శ్రీ అల్లూరు రామరెడ్డి వుండగా ఇక కోరికలు తీరక ఏమౌతాయి! మినగల్లు ఆదర్శగ్రామంగా, మార్గదర్శకగ్రామంగా పేరొందడానికి అన్ని అవకాశాలున్నాయి. ఒకనాడు వెలవెలబోతుండిన ఊరు ఈనాడు కళకళలాడుతూంది. ఉత్సాహం, సంతోషం ఉప్పొంగి పురకలేస్తున్నాయి.


ఇది శుభోదయం. ముందు ముందు జరగబోయే మంచికి ఇది శ్రీకారం జిల్లాలోనే కాదు, యావద్రాష్ట్రంలోనూ అభ్యుదయ గ్రామంగా మినగల్లు గుర్తింపుపొందే సుదినం అద్యతన భవిష్యత్తులోవుంది. ఆ సుముహూర్తానికిదే స్వాగతం!

— —



మినగల్లు పంచాయితీ సభ్యులు: కూర్చున్నవారు- కుడినుండి ఎడమకు-శ్రీమతి కాటంరెడ్డి సీతారామమ్మ, రామిరెడ్డి సుందరరామరెడ్డి, సామంతు సుబ్బారెడ్డి (సర్పంచ్), కాకుటూరు రాధాకృష్ణారెడ్డి, కడివేటి వెంకటరమణారెడ్డి; నిల్చున్నవారు: దాకాణి పెంచలయ్య, నక్కా చినవెంకటేశయ్య, చింతాల కొండయ్య

★



హైస్కూలు దాత శ్రీ అల్లూరు రామరెడ్డి రూపపటాన్ని ఆవిష్కరిస్తున్న శ్రీ ఆర్. ఎల్. రెడ్డి.

★



మినగల్లు గ్రామస్థులపాలిట అమృతవర్షిణి- వీధికొళాయిముందు సంబరంతో గుమిగూడిన మహిళా పంక్తి.

★

ADVT.

వివిధ రకముల వినూత్నమైన మేటిరకం నాజూకు
వస్త్రములకు మోజును పెంచే

## రూప్ కళా

### టెక్స్‌టైల్ షో రూమ్

జొన్నలగడ్డవారివీధి ట్రంకురోడ్డు - నెల్లూరు

క్రిస్టమస్, సంక్రాంతి
శుభాకాంక్షలు తెలుపుతూ

పర్వదినాలకు పలురకాల వినూత్న వస్త్రాలు వచ్చివున్నాయి.
సరసమైన ధరలకు లభించును.

**Specialists for : Strechlan Pants**

100 మంది మెంబర్లుగల మా స్కీములో చేరి
15 రూపాయలలో రూ. 150 లు గెలుపొండి.

## 10% తగ్గింపు

అన్నిరకాల వస్త్రాలమీద
క్రిస్ట్‌మస్, సంక్రాంతి
పండుగల సందర్భంగా
15-12-74 నుండి 15-1-75 వరకు
ఈ అవకాశమును
మా మిత్రులు, అభిమానులు,
యెల్లరు
వినియోగించుకోవలసిందిగా
కోరుచున్నాము.

## కామధేను శిల్క్ హౌస్

చిన్నబజారు :::: నెల్లూరు.

Tel : 346

## 25% AND MORE DISCOUNT



On renowned mills

at

# Chellarams

Sarees, Suitings, Shirtings and Dress Fabrics
are offered at unbelievably low prices.
Now is the time, rush and take advantage.

**BLUE MOON TEX**

**183 KAPU STREET,**

**NELLORE.**

1276 Telephones 1039



Edited Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press 170 Thipparajuvari Street, Nellore A. P.